


2లో

## సీనియర్ సివిల్ జడ్జిగా బి దేవేందర్ రెడ్డి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
నవంబర్ : 22 బుధవారం సంపుటి : 27 సంచిక : 258

## బాబు తోనే భవిష్యత్తుకు గ్యారెంటీ



అగ్ని న్యూస్,మార్కాపురం: చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే మనందరి భవిష్యత్తుకు గ్యారంటీ ఉంటుందని మార్కాపురం టీడీపీ క్లస్టర్ ఇంచార్జి కందుల రామి రెడ్డి అన్నారు. పట్టణం లోని 23వ వార్డ్ లో కందుల రామిరెడ్డి ఆధ్వర్యంలో మంగళ వారం బాబుషూరిటీ -భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. 2లో

## ఘనంగా మత్స్యకార దినోత్సవం



అగ్ని న్యూస్, ఒంగోలు: ప్రకాశం భవనంలోని కలెక్టర్ వీడియో సమావేశ మందిరంలో మంగళవారం ప్రపంచ మత్స్యకార దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాస రావు, జడ్ పి చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ , 2లో

## ప్రతి ఒక్కరూ తారకమంత్రాన్ని నామస్మరణ చేయాలి

**- మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి**






అగ్నిన్యూస్, వెలిగండ్ల: ప్రతి ఒక్కరూ రామనామమనే తారక మంత్రాన్ని జపించాలని మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి అన్నారు. మండలంలోని ఇమ్మడి చెరువు సాయిబాబా మందిరం లో సమరసత సేవా ఫౌండేషన్ హిందూ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా 2లో

## ఇంటర్ ప్రైవేట్ విద్యార్థులచే పరీక్ష ఫీజు కట్టించాలి

**- ఆర్ ఐ ఒ సైమన్ విక్టర్**

అగ్ని న్యూస్,ఒంగోలు: ఇంటర్ ప్రైవేట్ విద్యార్థులందరిచే పరీక్ష ఫీజు చెల్లించాలని ఆర్ ఐ ఒ సైమన్ విక్టర్ తెలిపారు. ఏకేవీకే జూనియర్ కళాశాలలో ప్రకాశం జిల్లా అన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాల లోనే ప్రైవేట్ విద్యార్థులందరూ ఫీజులు చెల్లించేటట్లు చూడాలన్నారు. అలాగే రెగ్యులర్ విద్యార్థులు స్టూడెంట్స్ ఇన్ఫోలో ఉన్న అందరూ జ్ఞానభూమి



2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth
22 బుధవారం,నవంబర్ 2023

# సీనియర్ సివిల్ జడ్జిగా బి దేవేందర్ రెడ్డి

అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జిగా బి. దేవేందర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈయన ఇప్పటివరకు గిద్దలూరు న్యాయస్థానంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గా పనిచేస్తూ పదోన్నతి పై ఇక్కడికి రానున్నారు.

# ఘనంగా మత్స్యకార దినోత్సవం

మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్ము కనకారావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆళ్ల రవీందర్ రెడ్డి, వాయల మోహన్ రావు , స్టేట్ ఫిషరీస్ డైరెక్టర్ సుమతి, మత్స్యకారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశేషంగా కృషి చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బాబు తోనే భవిష్యత్తుకు గ్యారెంటీ

ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ పదకాలను వివరించారు ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు మౌలాలి, కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, గఫార్,ఖాన్ ఇబ్రహీం, మల్లికార్జున శర్మ,23 వ వార్డ్ తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# ప్రతి ఒక్కరూ తారకమంత్రాన్ని నామస్మరణ చేయాలి

## - మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి

హాజరైన ఆయన మాట్లాడుతూ రామకృష్ణ పరమహంస, కాశిరెడ్డి నాయన, వెంకయ్య స్వామి లాంటి వారు ఎందరో నామస్మరణతో భగవంతుణ్ణి చేరుకున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా దేవాలయానికి వెళ్లాలని ఆయన గుర్తు చేశారు. సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర ప్రముఖ్ కొండారెడ్డి మాట్లాడుతూ సమాజంలో అందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించేది హిందూ ధర్మమే అని, ప్రతి ఒక్కరూ భజన, సామూహిక హారతి, సత్సంగం, సంకీర్తన రూపంలో దైవ నామస్మరణ చేయాలని, భగవంతుడు అందరిలో ఉన్నాడని,మన ద్వార జరిగే పూజలు, వ్రతాల్లో, మన చుట్టుప్రక్కల వారిని భాగస్వామ్యం చేయాలనీ, హిందూ ధర్మం మన జీవన విధానం అని అన్నారు. దనంకుల తిరుమలయ్య మాట్లాడుతూ మతం మారడం వల్ల మన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలను,దేవి దేవతలను కల్మశం లేని భారతదేశాన్ని దూషించే విధంగా తయారు చేస్తున్నారని అబ్దుల్ కలాం లాంటి వారే దేశాన్ని కీర్తించారని,అలాంటి మహానుభావుల కలలు కన్న గొప్ప భారతదేశాన్ని చూడాలని తెలిపారు. రాష్ట్రసంయోజక్ వేముల సుబ్బారావు మాట్లాడుతూ గ్రామాల్లో ధార్మిక సంయోజకులు సమావేశం ఏర్పాటు చేసుకొని స్వధర్మ ఆచరణ యజ్ఞం లో భాగంగా పునరాగమనం ప్రతి మండలంలో చేయాలని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ఎస్ వి కృష్ణారావు, జిల్లా మహిళా కన్వీనర్లు ఏనుగుల పద్మావతి, గోవర్ధనీ, జిల్లా ధర్మప్రచారక్ అవిశినేని రమణయ్య, మండల కన్వీనర్లు మోరా నారాయణరెడ్డి, కోటికల కొండయ్య, కామిరెడ్డి పద్మావతి, ధర్మప్రచారక్ లు అచ్యుతరావు శ్రీనివాస్, గ్రామ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

# ఇంటర్ ప్రైవేట్ విద్యార్థులచే పరీక్ష ఫీజు కట్టించాలి

పోర్టల్ లో ఉండేటట్లు చూసి వారందరికీ రికగ్నేషన్ ఫీజు, పరీక్ష ఫీజు చెల్లించాలన్నారు. ప్రతి కళాశాలలోని జ్ఞానభూమి పోర్టల్ లో టీచింగ్ స్టాప్ యొక్క డీటెయిల్స్ అప్లోడ్ చేయాలన్నారు. అదనంగా సెక్షన్స్ తీసుకున్న వాళ్లు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా స్టాప్ ను నియమించాలన్నారు. వికలాంగ విద్యార్థుల అందరి సర్టిఫికెట్లను జ్ఞానభూమి పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు. మౌలిక వసతులను బోర్డు నియమాలకు అనుగుణంగా సమకూర్చు కోవాలన్నారు. సరియైన మౌలిక వసతులు లేని కళాశాలలో ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు తనిఖీ చేసి వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డివిఈ ఓ శ్రీనివాసరావు,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, ఏ కే వి కే జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పాములపల్లి రైల్వే గేట్ మూసివేత

అగ్ని న్యూస్, గిద్దలూరు:రైల్వే ట్రాక్ డబ్లింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో గిద్దలూరు పట్టణంలోని పాముల పల్లి రైల్వే గేటును మంగళవారం రాత్రి 10 గంటల నుండి 24వ తేదీ ఉదయం 10గంటల వరకు మూసి వేయడం జరుగుతుందని గిద్దలూరు సర్కిల్ సిఐ దేవ ప్రభాకర్ తెలిపారు. రైల్వే అధికారులు ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని విషయాన్ని సీఐ దేవ ప్రభాకర్ దృష్టికి తీసుకువచ్చారు. వాహనదారులు రైల్వే గేటు మూసివేసే విషయాన్ని గుర్తించి సహకరించాలని అన్నారు. పాములపల్లి వైపు వెళ్లే వాహనదారులు అంబవరంరైల్వే బ్రిడ్జి కింద రహదారి నుంచి వెళ్లవలసిందిగా, ట్రాఫిక్ అటు వైపు నుంచి మళ్లించినట్లు సీఐ దేవ ప్రభాకర్ తెలిపారు.

# నిరుపేద క్రీడాకారిణికి ఆర్థిక చేయూత



అగ్ని న్యూస్,మార్కాపురం:మార్కాపురం మండలం నాయుడు పల్లి గ్రామానికి చెందిన ఒంటేరు వాణి అథ్లెటిక్స్ లో జిల్లా, రాష్ట్ర స్థాయిలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అనేక మెడల్స్ సాధించి ప్రముఖుల మన్ననలు పొందింది. పై స్థాయి చదువులకు వెళ్లేందుకు వాణి కుటుంబం పేదరికంతో ఉండటం వలన ఆర్థికంగా ఇబ్బంది పడుతూ దాతల సహకారం కోరగా తక్షణమే మార్కాపురం వాసవి విజన్, జర్నలిస్ట్ అసోసియేషన్ వారు స్పందించి.వాసవి విజన్ రూ.4000 , మారుగొండ్ల ఆదినారాయణ (రిపోర్టర్) 1000, కటకం రాము1000 మొత్తం 6000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ మహెూన్నతమైన సేవా కార్యక్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఎవరైనా దాతలు ఆర్థిక సహాయం అందించాలన్నచో ఫోన్ పే నెంబర్ 9182239815 సంప్రదించగలరని కోరారు. ఈ మహెూన్నతమైన సేవా కార్యక్రమంలో వాసవి విజన్ సభ్యులు గ్రంధిశెట్టి కిరణ్ కుమార్, పోలేపల్లి లక్ష్మీనారాయణ, వెలుగురి వెంకటేశ్వర్లు, గుర్రం రామారావు, పెసళ్ళ సుబ్రహ్మణ్యం రిపోర్టర్ ఆదినారాయణ, కోచ్ చిట్టిబాబు, హెూంగార్డు చెన్నుపల్లి కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి లో వై ఏపీ నీడ్స్ జగన్



అగ్ని న్యూస్,పొదిలి: మండలంలోని గొల్లపల్లిలో మంగళవారం వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమం నిర్వహించారు.ముందుగా అధికారులు, ప్రజాప్రతినిధులు సచివాలయంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు. తరువాత పార్టీ జెండా ఎగురు వేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి జగన్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను వివరించి బుక్ లేట్ అందజేశారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి కృష్ణ, వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జె సి ఎస్ కన్వీనర్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి సర్పంచ్ పేరం, చంద్రమ్మ కోదండరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలని నిరసన



అగ్ని న్యూస్,గిద్దలూరు: రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయం ముందు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి రవి, చంటయ్య , ఎం మురళి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పెరుగుతున్న పట్టణాల జనాభాకు అనుగుణంగా కార్మికులను నియమించాలని పనిముట్లు సేఫ్టీ పరికరాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం చేయకుంటే డిసెంబర్ 8 నుండి ఆందోళన ఉదృతం చేస్తామని అన్నారు.ఈనిరసన కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు పి పాపయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

## మంచి చేయడానికి మరోసారి జగన్ రావాలి



అగ్ని న్యూస్,కొనకనమిట్ల: ప్రజలకు మరింత మంచి చేయడానికి మరోసారి వైసిపీ అధికారంలోకి రావాలని మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనువాసులరెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని నాగరాజుకుంట గ్రామంలో ఏపి కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఏపీ నీడ్ జగన్ అనే కార్యక్రమము ద్వారా మన ప్రభుత్వము మరింత చేరువ కానున్నది అని తెలిపారు.అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఇంటి ఇంటికి తిరిగి ప్రజల అభిప్రాయ సేకరణ చేశారు.కార్యక్రమంలో యంపిపి మురళి కృష్ణ, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మండల కన్వీనర్ మోర శంకర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ సూరవరపు వెంకటరెడ్డి, యంపిటిసి కామసాని భారతీ, సొసైటీ చైర్మన్ లు ఉడుముల కాశిరెడ్డి, కామసాని వెంకటేశ్వర రెడ్డి, నోడల్ అధికారి రావూరి జనార్ధన్, పంచాయతీ సెక్రటరీ ,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కుతంత్రాలతో న్యాయాన్ని నిర్బంధించలేరని రుజువైంది - లింగాల



అగ్ని న్యూస్, పెద్దారవీడు: కుట్రకుతంత్రాలతో న్యాయాన్ని నిర్బంధించలేరని మరోసారి రుజువైందని టిడిపి నాయకులు లింగాల అబ్రహం తెలిపారు. పెద్దారవీడు మండలం తంగిరాలపల్లి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ప్రవేశపెట్టే పథకాలను యర్రగొండపాలెం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ లింగాల అబ్రహం లు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అబ్రహం మాట్లాడుతూ ప్రజా క్షేత్రంలోకి చంద్రబాబు రాక కోసం రాష్ట్రమంతా ఎదురు చూస్తున్నారని అన్నారు. ఆలస్యమైనా నిజం గెలిచింది వైసిపి ప్రభుత్వం మెప్పు కోసం ప్రాకులాడిన అబద్ధపు ఆరోపణలు సిఐడి ఓడిందన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబును గెలిపించు కోవాలన్నారు.రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కొరారు.బూత్ ఇన్చార్జులు అప్రమత్తంగా తమ పరిధిలోని ఓటర్ల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పార్టీ గెలుపుకు ప్రతి ఓటు కీలకమైందని భావించారు.ఈ కార్యక్రమంలో ఐటిడిపి అధ్యక్షులు నక్క శ్రీను,మీడియా కోఆర్డినేటర్ తోకల ఎల్లయ్య,టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఎస్ఐ రాజేష్ ను సన్మానించిన వైసీపీ నాయకులు




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: పట్టణ ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన యం.వి. రాజేష్ ను వైసిపి నేతలు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలతో,శాలువాతో సన్మానించారు. ఎస్ఐ తో మండల ప్రకానీకం ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యల పై దృష్టి సారించాలని, దేవాలయాలకు భద్రత ఏర్పాట్లు పెంచాలనీ,డ్రైవింగ్ ఆంక్షల పై ప్రత్యేక దృష్టి సారించాలని సమస్యల పై చర్చించడం జరిగింది. అనంతరం నాయకులు కోరిన విజ్ఞప్తులకు పట్టణ ఎస్సై తనదైన శైలిలో స్పందించి తదుపరి చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చేదురి విజయభాస్కర్, కందూరీ గురు ప్రసాద్, కాశీ విశ్వనాథ్, ఏఎంసి వైస్ చైర్మన్ కొర్రపోలు జయరావు, జర్నలిస్టు కంచర్ల నాగేశ్వరరావు గౌడ్ ,విద్యుత్ కాంట్రాక్టర్ చేదూరి ఫిలిఫ్,కొర్రపోలు గురవయ్య,తదితరులు పాల్గొన్నారు.

## తెప్పోత్సవానికి సిద్దమైన కోనేరు



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం పట్టణంలో ఈనెల 24వ తేదీ మార్కాపురం ఇలవేల్పు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారు శ్రీదేవి భూదేవి సమేతంగా కోనేరులో తెప్పోత్సవం పై విహరించనున్నారు. తెప్పోత్సవానికి కోనేరు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకున్నామని ఆలయ నిర్వహణ అధికారి గోలమారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం శాశ్వత ఉబయదాత డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ,ఆలయ కమిటీ చైర్మన్ పెనుగొండ కేశవరావు లు ఏర్పాట్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి వీర రాఘవరెడ్డి,సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్,పట్టణ టూ టౌన్ ఎస్ఐ సువర్ణ పాల్గొన్నారు.

# మళ్ళీ జగనన్నే ఎందుకు రావాలి అంటే కార్యక్రమంలో

## పాల్గొన్న ఎమ్మెల్యే



అగ్ని న్యూస్, తర్లుపాడు: తర్లుపాడు మండలం కలుజువ్వలపాడు గ్రామంలో సర్పంచ్ శిఖామని అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ కి మళ్ళీ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ ని,ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మిని, సర్పంచ్ శిఖామని, మంద కొండారెడ్డి పూలమాలతో శాలువాతో సత్కరించి సాధర స్వాగతం పలికారు. అనంతరం కలుజువ్వలపాడు సచివాలయం పరిధిలో అందించిన సంక్షేమ పథకాల లబ్దిదారుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం అందించని విధంగా బడుగు బలహీన వర్గాలను ఆర్థికంగా అభివృద్ధి చెందేల సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని అన్నారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇరవై అయిదు సంక్షేమ పథకాలకు గాను ఇప్పటివరకు కలుజువ్వలపాడు సచివాలయ పరిధిలో ఎంతమందికి లబ్ది చేకూరిందో ప్రతి ఒక్కరు లబ్ధిదారులకు తెలుసు అని అన్నారు . సచివాలయ పరిధిలో ఎంతమేర ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరిందో ప్రతి ఒక్కరు ఆలోచించుకోవాలని అన్నారు, స్వాతంత్రం వచ్చినప్పటి నుండి 2019వరకు ఏర్పడిన ప్రభుత్వాల బడుగు బలహీన వర్గాల ప్రజలకు సబ్సిడీ ద్వారా కొంత నిధులు చేకూర్చి పంచాయితీలో కొందరికే లబ్ది చేకూర్చే వారని 2019నుండి నేటి వరకు జగనన్న ప్రభుత్వం కులం మతం ప్రాంతం బేధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి నేరుగా ఎటువంటి అవినీతి లేకుండా లబ్ది దారుని ఖాతలో జమ చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. ప్రతి కుటుంబంలో అవసరమైన జనన,మరణ,ఇన్కమ్, క్యాస్ట్ వంటి ధ్రువీకరణ పత్రాలు ప్రజల వద్దకే పరిపాలన లాగ నేరుగా ఇంటికి వాలంటీర్ ద్వారా అందజేస్తూ నిస్వార్ధమైన సేవ అందిస్తున్నారని అన్నారు సుభిక్షమైన పరిపాలన కోసం అందరు మళ్ళీ జగనన్న ను ముఖ్యమంత్రి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ నరసింహులు, మండల స్పెషల్ ఆఫీసర్ పరమేశ్వర రావు,ఏపీయం పిచ్చయ్య,మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, వైసిపీ నాయకులు సూరెడ్డి సుబ్బారెడ్డి, కోప్షన్ అక్బర్ వలి, సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు దూదేకుల పెద్ద మస్తాన్, సింగిల్ విండో అధ్యక్షులు కుందురు సత్యనారాయణ రెడ్డి,రాగసముద్రం సర్పంచ్ రమణారెడ్డి వైస్ ఎంపీపీ కందులసుజాత తర్లుపాడు ఎంపీటీసి వన్నెబోయిన అంకమ్మ,మీర్జపేట ఎంపీటీసి దేవిరెడ్డి పార్వతి రమేష్ రెడ్డి,మీర్జపేట సర్పంచ్ దర్భాసుల మీరయ్య,గొల్లపల్లి సర్పంచ్ఎక్కంటి రామిరెడ్డి,సురేపల్లి సర్పంచ్ గుండెబోమ్మ నవ్య, మంగళకుంట సర్పంచ్ శారద, ,వైసిపీ నాయకులు దేవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కొలగట్ల రామకృష్ణ రెడ్డి, వైస్ సర్పంచ్ వెన్నా పెద్ద సత్యనారాయణ రెడ్డి,జెఏసి కన్వీనర్ కలువ రామాంజనేయ రెడ్డి, పల్లెపోగు ఎబినేజర్, మందటి మల్లిఖార్జున రెడ్డి,సచివాలయం సిబ్బంది, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖలో ఏదో జరుగుతుంది?

## - పెట్టేవాడు మనవాడు అయితే ఏదైనా చేయవచ్చా...?

Section:Y.PALEM DistName:03-YERRAGONDAP Uscno:4233303007420 Name:CHEDURI DEVAMMA
LT1/1 Phase:1 Group:M1 Sdavil:100 Conn.Load:.24 Ctr.Load:.24 ScType:SLAB
PoleNo:-- TransCd:303231330203 FeederCd:303231341101 DOS:26-12-16 PageNo:1

| Mon/Yr<br>Cat/Sub | OMR<br>CMR | Units<br>Status | OPKVH<br>CLKVH | KVAHU<br>Nomb | RMD<br>OB | EC<br>CC | ED<br>IED | SUR<br>FSA | OTH<br>ADJ | Cap<br>Fix | True Up | CMD<br>DRJ | PAY<br>CRJ | CB<br>IRDA |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 01/2023 | 3100 | 80 | 0 | 0 | 0 | 214.57 | 4.80 | 25.00 | 0.00 | 0.00 | 7.51 | 307.00 | 0.00 | 1222.00 |
| 1/01 | 3180 | 01 | 0 | 1 | 915.00 | 45.00 | .12 | 0.00 | 0.00 | 10.00 | | 0.00 | 0.00 | 8 |
| 02/2023 | 3180 | 107 | 0 | 0 | 0 | 335.84 | 6.42 | 25.00 | 0.00 | 0.00 | 7.51 | 430.00 | 0.00 | 1652.00 |
| 1/01 | 3287 | 01 | 0 | 1 | 1222.00 | 45.00 | .23 | 0.00 | 0.00 | 10.00 | | 0.00 | 0.00 | 8 |
| 03/2023 | 3287 | 78 | 0 | 0 | 0 | 205.52 | 4.68 | 25.00 | 0.00 | 0.00 | 7.51 | 298.00 | 0.00 | 1950.00 |
| 1/01 | 3365 | 01 | 0 | 1 | 1652.00 | 45.00 | .29 | 0.00 | 0.00 | 10.00 | | 0.00 | 0.00 | 8 |
| 04/2023 | 3365 | 101 | 0 | 0 | 0 | 308.97 | 6.06 | 25.00 | 0.00 | 0.00 | 7.51 | 403.00 | 0.00 | 2347.00 |
| 1/01 | 3466 | 01 | 0 | 1 | 1950.00 | 45.00 | .46 | 0.00 | 0.00 | 10.00 | | 0.00 | 6.00 | 8 |
| 05/2023 | 3466 | 78 | 0 | 0 | 0 | 205.79 | 4.68 | 25.00 | 0.00 | 0.00 | 7.51 | 314.00 | 0.00 | 2661.00 |
| 1/01 | 3544 | 01 | 0 | 1 | 2347.00 | 45.00 | .54 | 15.48 | 0.00 | 10.00 | | 0.00 | 0.00 | 8 |
| 06/2023 | 3544 | 46 | 0 | 0 | 1 | 104.79 | 2.76 | 0.00 | 31.20 | 0.00 | 7.51 | 201.00 | 0.00 | 2862.00 |
| 1/01 | 3590 | 01 | 0 | 1 | 2661.00 | 30.00 | .67 | 14.07 | 0.00 | 10.00 | | 0.00 | 0.00 | 8 |
| 07/2023 | 3590 | 98 | 0 | 0 | 0 | 295.37 | 5.88 | 50.00 | 18.40 | 0.00 | 7.51 | 449.00 | 0.00 | 3311.00 |
| 1/01 | 3688 | 01 | 0 | 1 | 2862.00 | 45.00 | .75 | 16.09 | 0.00 | 10.00 | | 0.00 | 0.00 | 8 |
| 08/2023 | 3688 | 98 | 0 | 0 | 1 | 295.51 | 5.88 | 25.00 | 39.20 | 0.00 | 7.51 | 451.00 | 0.00 | 3762.00 |
| 1/01 | 3786 | 01 | 0 | 1 | 3311.00 | 45.00 | .83 | 22.07 | 0.00 | 10.00 | | 0.00 | 0.00 | 8 |
| 09/2023 | 3786 | 39 | 0 | 0 | 0 | 83.64 | 2.34 | 25.00 | 39.20 | 0.00 | 7.51 | 227.00 | 0.00 | 3989.00 |
| 1/01 | 3825 | 01 | 0 | 1 | 3762.00 | 30.00 | .94 | 28.37 | 0.00 | 10.00 | | 0.00 | 0.00 | 8 |
| 10/2023 | 3825 | 77 | 0 | 0 | 8 | 200.69 | 4.62 | 25.00 | 15.60 | 0.00 | 7.51 | 329.00 | 0.00 | 4318.00 |
| 1/01 | 3902 | 01 | 0 | 1 | 3989.00 | 45.00 | 1.03 | 19.55 | 0.00 | 10.00 | | 0.00 | 0.00 | 8 |
| 11/2023 | 3902 | 13689 | 0 | 0 | 1.69 | 132116.02 | 821.34 | 25.00 | 30.80 | 0.00 | 7.51 | 133118.00 | 0.00 | 137436.00 |
| 1/01 | 17591 | 01 | 0 | 1 | 4318.00 | 55.00 | 1.12 | 51.21 | 0.00 | 10.00 | | 0.00 | 0.00 | 2 |
| Total: | | | | | | 134366.71 | 869.46 | 275.00 | 174.40 | 0.00 | 82.61 | 136527.00 | 0.00 | |
| | | | | | | 475.00 | 6.98 | 166.84 | 0.00 | 110.00 | | 0.00 | 6.00 | |

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: మండలంలో విద్యుత్ శాఖలో గత కొద్దిరోజుల క్రితం కొందరు కేవలం దళిత, బీసీ వర్గాలకు చెందిన వారు మాత్రమే ఇబ్బందులకు గురి అవుతున్నారు. పెట్టేవాడు మనవాడు అయితే ఎవరినైనా ఇబ్బందులకు గురి చేసే రీతిలో కొందరు అధికారులు ప్రవర్తిస్తున్నారని క్రిందిస్థాయి ఉద్యోగులు వాపోతున్నారు. మండలంలో నలుగురు లైన్మెన్లు ,సీనియర్ అసిస్టెంట్లు సస్పెండ్ అయి ఉన్నారు. గొప్ప విషయం ఏమిటంటే ఒక దళిత వర్గానికి చెందిన రిటైర్డ్ లైన్మెన్ పెన్షన్ సైతం ఆపిన ఘనత విద్యుత్ అధికారులకు దక్కుతుంది. అసలు విషయం ఏమిటంటే మాచర్ల రోడ్డులో ఒక సర్వీస్ నెంబర్ కు అధికంగా 80 వేల కరెంట్ బిల్లు వచ్చిందని సంబంధిత లైన్మెన్ ను, బిల్లులు పరిశీలించలేదని సీనియర్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేసి ఉన్నారు. ప్రస్తుతం ఆయన త్రిపురాంతకం శిక్షణ సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. స్థానిక ఇజ్రాయిల్ పేటలో సంబంధిత ఉద్యోగి గృహంలో లేకుండా అధిక బిల్లులు చెల్లించలేదని ఆ ఉద్యోగిని సైతం సస్పెండ్ చేశారు. అతని గృహం విషయానికి వస్తే ఇజ్రాయిల్ పేటలో కనీసం ఈనాటికీ సైతం సంబంధిత అధికారులు బిల్లులు తీయలేదని పేట వాసులు అంటున్నారు. అలాగే మరొక ఉద్యోగి గడిచిన 2019 నుండి తన గృహంలో బిల్ స్టాప్ లో మీటర్ ఉంది నేటికీ పట్టించుకోలేదు విద్యుత్ అధికారులుగా మీరు బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదంటూ మార్కాపురం డివిజన్ అధికారులు అతనిని సస్పెండ్ చేసి ఉన్నారు.

ఆ చిరుద్యోగిని సస్పెండ్ చేయడంతో చిరుద్యోగి తండ్రి సైతం పెన్షన్ కోల్పోయారు. ముఖ్యంగా ఇజ్రాయిల్ పేటలో తనిఖీలు నిర్వహించిన అధికారులు అవకతవకలు జరిగాయని తమకు సక్రమంగా వివరాలు అందించలేదని సంబంధిత సీనియర్ అసిస్టెంట్ ను అధికారులు సస్పెండ్ చేశారు.ఆ లైన్ మెన్ ను ఎందుకు సస్పెండ్ చేయడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారి వద్ద నుండి పెద్ద మొత్తంలో నిధులు దిగమింగి తమకు సంబంధం లేని విధంగా కేవలం దళితులమైన కారణంగాతమ సస్పెండ్ చేశారని ఇజ్రాయిల్ పేట వాసులు అంటున్నారు. మొత్తం మీద నియోజకవర్గంలోని యర్రగొండపాలెం, త్రిపురాంతకం, పుల్లలచెరువు మండలాలలో ఆవ కవవకలు జరిగిన మాట మాత్రం వాస్తవం సంబంధిత అధికారులు ముడుపుల మత్తులో మునిగి తేలుతూ దళిత బీసీ వర్గాలకు చెందిన వారిని మాత్రమే తొలగించాలని పూర్తిస్థాయిలో విచారణ నిర్వహిస్తే అసలు విషయాలు బయటకు వస్తాయని వారంటున్నారు. గొప్ప విషయం ఏమిటంటే 2016 నుండి 18 వరకు పాత మీటర్ల స్థానాన్ని నూతన మీటరులను సంబంధిత గుత్తేదారు ఏర్పాటు చేశారు. ఎర్రగొండపాలెం త్రిపురాంతకం, పుల్లలచెరువు మండలాల్లో ఐఆర్డీఏ క్రింద 8,000 మీటర్లను మార్చారు కానీ వాటికి స్లిప్పులు అందజేయలేదు బిల్లింగ్ జరగడం లేదు నూతనంగా ఏర్పాటు చేసిన మీటర్లకు చైన్ స్లిప్పులు అందజేయకపోవడంతోనే ఈ పరిస్థితి నెలకొందని ప్రజలు అంటున్నారు. సక్రమంగా బిల్లులు తమకు తెలియజేస్తే తాము తమ సర్వీస్ బిల్లును చెల్లించేవారమని అలా కాక బిల్లింగ్ చెల్లించకపోవడంతో తమ పేటలో అమ్మఒడి, వృద్ధాప్య పింఛను కోల్పోయామని బాధితులు తెలియజేస్తున్నారు. తమకు ప్రభుత్వం ద్వారా 200 సబ్సిడీ ఉందని దానిని మించి తమ వాడుకోమని బిల్లింగ్ తెలియచేస్తే తను ఏనాడు కట్టుకునేవారమని వారు అంటున్నారు. మొత్తం మీద విద్యుత్ శాఖలో మాత్రం ఏదో జరిగింది. క్రింది స్థాయి ఉద్యోగులపై ముఖ్యంగా మంత్రి నియోజకవర్గంలో దళిత ఉద్యోగులపై ఉన్నతాధికారులు చర్యలను చేపట్టి ఉన్నారు. మరోమారు అధికారులు స్పందించి న్యాయబద్ధంగా విచారణ నిర్వహించాలని ఉద్యోగులకు న్యాయం చేకూర్చాలని వారు కోరుతున్నారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth



# మన పిల్లలు భవిష్యత్ బాగుపడాలంటే జగనే మళ్లీ రావాలి

## - జడ్పీటిసి ఏరువా

అగ్ని న్యూస్, పెద్దారవీడు: మన పిల్లల భవిష్యత్,రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డి రావాలి అని జడ్పీటిసి ఏరువా చలమారెడ్డి అన్నారు.పెద్దారవీడు మండలం తంగిరాలపల్లె సచివాలయం పరిదిలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో కన్వీనర్ పాలిరెడ్డి క్రిష్ణా రెడ్డి,ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, జెడ్పీటీసీ ఏరువ చలమా రెడ్డి, పాల్గొన్నారు. ముందుగా సచివాలయంలో సంక్షేమ లబ్ది డిస్ప్లే బోర్డులను ఆవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి బుక్లెట్ అందించారు.తగిరాలపల్లి సచివాలయం పరిధిలో ప్రజలకు రూ.14 కోట్ల 28 లక్షల మేర లబ్ది చేకూరిందని పేర్కొన్నారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు మరింత మేలు కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, జెడ్పీటీసీ ఏరువ చలమ రెడ్డి, సర్పంచ్ తోకల నాగ మల్లీశ్వరి,మండల సచివాలయం కన్వీనర్ ఏరువ వెంకటేశ్వర్లు రెడ్డి,మండల బీసీ సెల్ అధ్యక్షుడు తోకల అవులయ్య యాదవ్,రెగుమని పల్లి సర్పంచ్ పాలగిరి రామాంజనేయ రెడ్డి,మండల సోషల్ మీడియా కన్వీనర్ శౌంతి నాగార్జున రెడ్డి,వైసీపీ నాయకులు వల్లెలఈశ్వర్ రెడ్డి,మెట్టు భాస్కర్ రెడ్డి,తోకల సత్యనారాయణ, బొట్టు కోటి రెడ్డి,పాల్గొన్నారు.







### రైల్వే స్టేషన్ మౌలిక వసతులను పరిశీలించిన

# అరుణ్ ఆర్క్ టెక్స్



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం రైల్వే స్టేషన్ ను అమృత భారత్ రైల్వే స్టేషన్ అభివృద్ధిలో భాగంగా ఎన్ ఎస్ జి 4 పర్యాటక కేంద్రంగా గుర్తించడం జరిగింది .ఈ సందర్భంగా ఎం ఏ ఆర్ నోయల్ మంగళవారం మార్కాపురం రైల్వే స్టేషన్ ను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ శ్రీశైలం వచ్చు భక్తులకు, రైల్వే ప్రయాణికులకు అత్యాధునికమైన మౌలిక వసతులను గురించి స్థల పరిశీలన నిమిత్తము మార్కాపురం రైల్వే స్టేషన్ ని పరిశీలించాలన్నారు. డి ఆర్ఎం రామకృష్ణ సహకారంతో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు నోయల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ జగన్ మోహన్ రావు, డి ఆర్ యు సిసి సభ్యులు ఆర్కే జీ నరసింహం ప్రయాణికుల సంఘం నాయకులు నరసింహ చారి పాల్గొన్నారు.

# పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ-2





అగ్ని న్యూస్, కంభం: మండలంలోని ఎల్ కోట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, రావిపాడు (సిఆర్) ప్రాథమిక పాఠశాలలను ఎంఈఓ-2 శర్వాణి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల వసతులు, ఆర్వో ప్లాంట్స్ పనితీరు, పారిశుద్ధ్య అంశాలను పరిశీలించారు. జగనన్న గోరుముద్ద నాణ్యత,విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు,ఉపాధ్యాయుల బోధనా తీరు,సిలబస్ తదితర అంశాలను పరిశీలించారు పాఠశాలల అభివృద్ధిపై తల్లిదండ్రుల కమిటీలతో చర్చించారు.ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు, మండల సమన్వయకర్త చిన్ని. పద్మావతి, సిఆర్ఎంటీ.రామలింగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయనిర్మల, ఇంచార్జ్ అబిగైల్ వున్నారు.



# ప్రధాన మంత్రి ఫోటో ఏర్పాటు చేయాలి- బీజేపీ



అగ్ని న్యూస్, కొనకనమిట్ల: గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని పేద సన్న కారు రైతు, రైతాంగం కోసం రేషన్ బియ్యం పంపిణీలో భాగంగా 92 శాతం ఆర్థిక తోడ్పాటును అందిస్తుంది అని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు తాము ఇస్తున్నట్టుగ ఆర్భాటం చేస్తూ ముఖ్యమంత్రి ఫోటో ఏర్పాటు చేయటం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటివరకు ఎమ్మార్వో ఆఫీస్ లో, కలెక్టర్ ఆఫీసులో ఫిర్యాదు చేసిన కానీ దున్నపోతు మీద వాన పడినట్టు అధికారులు గాని ప్రభుత్వం గాని పట్టించుకున్న పాపానే పోలేదని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పియం ఫోటో ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు సుబ్బారెడ్డి తదితరులు కొనకనమిట్ల తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)